క్లుప్తంగా

విత్తనాలు, ఎరువులు సిద్ధం



మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి

మునగపాక: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి తెలిపారు. స్థానిక ఆర్‌బీకేలో శుక్రవారం వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించి రైతులకు అవసరమయ్యే సేవలందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. భూసార పరీక్షలతో పాటు విత్తన శుద్ధిపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు.ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సలహామండలి చైర్మన్ పొలిమేర గణేష్, సభ్యులు పిల్లి అప్పారావు,వెలగా శ్రీనివాసరావు,వీపీఏ సింధూజ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న వెంకటరెడ్డి

పాయకరావుపేట: మండలంలోని కుమారపురం పాఠశాలలో విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. 90 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేసినట్టు ట్రస్ట్ సభ్యుడు నీలాపు వెంకటరెడ్డి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి డీసీసీబీ సీఈవోకు వినతి



డీసీసీబీ సీఈవో వర్మకు వినతి పత్రం అందజేస్తున్న జిల్లా యూనియన్ నాయకులు

మునగపాక: సహకార సంఘాల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో డి.వి.ఎస్. వర్మకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రొట్టెల వెంకటరావు,జిల్లా కోశాధికారి ఈశ్వరరావు తదితరులున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, జనరల్ కార్యదర్శి ఆర్.శివరామకృష్ణ,అసోసియేట్ అధ్యక్షుడు మళ్ల స్వామి మాట్లాడుతూ తమ సమస్యలను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

విద్యార్థులకు రక్తపరీక్షలు



పేట బయ్యవరం పాఠశాలలో విద్యార్థినులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

యలమంచిలి : మండలంలోని పేట బయ్యవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 74మంది విద్యార్థులకు శుక్రవారం రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యు.వరలక్ష్మి, వైద్య ఉద్యోగి ఎస్.కె. దేవి, ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ,ఆశాకార్యకర్త బేబిరాణి,ఎ.గోపమ్మ పాల్గొన్నారు.

క్వారీ లారీల కట్టడికి వినతి

తుమ్మపాల: అనకాపల్లి పట్టణంలో రద్దీ వేళల్లో క్వారీ లారీల రాకపోకలకు అడ్డుకట్ట వేయాలని కోరుతూ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావుకు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ చిన్నియాదవ్, అబ్దుల్ కలాం సేవాసంస్థ చైర్మన్ ఆళ్ల ప్రవీణ్‌కుమార్ వినతిపత్రం అందించారు. పట్టణం మధ్య లోనున్న రోడ్ల మీదుగా క్వారీలారీలను వేగంగా నడుపుతూ ప్రజలనుభయభ్రాంతులకుగురిచేస్తున్నారన్నారు.



జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



పెంటకోటలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న చిక్కాల రామారావు



తంగేడులో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు

సురక్షతో అర్హులందరికీ పథకాలు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలని, చిన్న చిన్న సమస్యల కారణంగా ఏ ఒక్కరూ పథకాలు అందకుండా ఉండకూడదన్న సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చెప్పారు. మండలంలోని పాల్తేరులో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని, జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్టు చెప్పారు. మధ్యవర్తులు లేకుండా, వ్యయప్రయాసలు పడకుండా నేరుగా ప్రజల వద్దకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డికే మనందరం మద్దతు పలికి మళ్లీ పట్టం కట్టాలన్నారు. అనంతరం పలువురు అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అందజేశారు. పాల్తేరు గ్రామంలో 277 మందికి కుల ధ్రువీకరణ, 284 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్టు తహసీల్దార్ కె.జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దేవవరపు సూర్యచక్రం, సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, అనిశెట్టి వెంకటసూరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. దార్లపూడి-1 సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ బృందంతో లింగరాజుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కోరెడ్డి బాబి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు మేలు

పాయకరావుపేట: రాష్ట్రంలో మత్స్యకారులకు వైఎస్సార్‌సీపీతోనే మేలు జరుగుతోందని, అందుకోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మండలంలోని పెంటకోటలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికే మనందరం మద్దతు పకాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పలువురికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. గ్రామంలో 270 మందికి వివిధ సర్టిఫికెట్లు జారీ చేసినట్టు ఎంపీడీవో ఎ.సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కె.నూకరాజు, సర్పంచ్ చేపల నాగమణి, ఉప సర్పంచ్ చిక్కాల బాబు, ఈవోఆర్‌డీ వై.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసిన అర్హులందరికీ ధ్రువీకరణపత్రాలను మంజూరు చేస్తున్నట్టు ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ అంబేడ్కర్ తెలిపారు. శుక్రవారం చినదొడ్డిగల్లు, పెదతీనార్ల సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్‌లు బొల్ల చంద్రరావు, మైలపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీలు తోట సత్తిబాబు, మేరుగు నాగేశ్వరరావు, డీటీ నీరజ, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కొర్లయ్య, దావీదు, లక్ష్మణరావు, ఏఈఅలు రాజు, నాగభూషణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మూలపేటలో జగనన్న సురక్ష సర్వే చేస్తున్న వలంటీర్లు



చినదొడ్డిగల్లులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీడీవో, సర్పంచ్‌లు

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

మునగపాక: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని యలమంచిలి మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్య నాయుడు అన్నారు.మండలంలోని మూలపేటలో శుక్రవారం జగనన్న సురక్ష సర్వేలో వలంటీర్లతో కలిసి పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

మంచి ఫలితాలు ఇస్తున్న సురక్ష

కోటవురట్ల: జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోందని, ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ సీతారామరాజు అన్నారు. మండలంలోని తంగేడు, పి.కె.పల్లి గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తంగేడులో ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, పి.కె.పల్లిలో తహసీల్దారు జానకమ్మ బృందం కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. తంగేడు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీతారామరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరుప్రోలు శివకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మీనరసింహ రాజు, ప్రత్యేకాధికారి ఉదయశ్రీ , డీటీ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి ఆస్పత్రిలో నిలిచిన ఎక్స్‌రే సేవలు

- రేడియోగ్రాఫర్ లేక రూమ్‌కు తాళం



ఆస్పత్రిలో మూసి ఉన్న ఎక్స్‌రే రూమ్

నక్కపల్లి: మండల కేంద్రం నక్కపల్లిలో ఉన్న 50 పడకల ఏరియా ఆస్పత్రిలో ఎక్స్‌రే సేవలు వారం రోజులుగా నిలిచిపోయాయి. రేడియోగ్రాఫర్ లేకపోవడంతో రూమ్‌కు తాళం వేశారు. దీంతో ఎక్స్‌రే కోసం వచ్చిన రోగులు వెనుతిరుగుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న రేడియోగ్రాఫర్‌కు టెక్కలి బదిలీ అయింది.ఆయన స్థానంలో యలమంచిలికి చెందిన మహిళా రేడియోగ్రాఫర్‌ను నియమించారు. ఆమె గత నెల 23నుంచి ఈ నెల 6వతేదీ వరకు ఇక్కడ విధులు నిర్వహించారు. 7వ తేదీనుంచి ఆమె విధులకు హాజరుకావడంలేదు.దీంతో ఎక్స్‌రే ప్లాంటు సేవలు నిలిచిపోయాయి. ఎక్స్‌రే, ఈసీజీ వంటివాటికోసం తుని లేదా అనకాపల్లి ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ఆస్పత్రిలో నిత్యం ఓపీ రోగుల సంఖ్య 250 వరకు ఉంటుంది. ప్రైవేటు ల్యాబ్‌కి వెళ్లి ఈ పరీక్షలు చేయించుకుంటే వందలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఎక్స్‌రే ప్లాంటు తెరిచేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరెంటెండెంట్ ఈశ్వరప్రసాద్‌ను వివరణ కోరగా రేడియోగ్రాఫర్ సెలవు పెట్టలేదని ఆమెకు సెలవుమంజూరు చేయలేదన్నారు. ఈవిషయాన్ని డీసీహెచ్‌కు తెలియజేసినట్టు చెప్పారు.

నేడు రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష

మునగపాక: మండలంలోని టి.సిరసపల్లి,వెంకటాపురం సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

- సోషల్‌మీడియా కీలకపాత్ర పోషించాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సోషల్‌మీడియా కీలక పాత్ర పోషించాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. మునగపాకలోని బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. సోషల్ మీడియా అనకాపల్లి జిల్లా కన్వీనర్ చందు యాదవ్, కోకన్వీనర్లు శ్రీకాంత్, కాండ్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహితంగా పాలన

ఎమ్మెల్యే కన్నబాబురాజు



పురుషోత్తపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి: అవినీతికి ఆస్కారం లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. పురుషోత్తపురంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 756 మంది లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపీపీ బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీ రాజాన శేషుతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణపత్రాలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. గతంలో ఏదైనా ధ్రువీకరణ పత్రం కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసి వచ్చేదని తెలిపారు. చిత్తశుద్ధితో సేవలందిస్తున్న వలంటీర్లపై ప్రతి పక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పురుషోత్తపురంలో పలువురికి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, అనకాపల్లి డీఎఫ్‌వో లక్ష్మణరావు, ఎంపీడీవో అప్పలనాయుడు, సర్పంచ్ రాజాన సునీత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సేనాపతి రాము, మండల విస్తరణ అధికారి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎంతో మేలు

రాంబిల్లి: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. రాంబిల్లి, గోవిందపాలెం సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించి జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), తహసీల్దార్ పి.భాగ్యవతి, ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేత డి.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గడప గడపకు మనప్రభుత్వంలో ఎమ్మెల్యే బాబూరావు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని పాల్మన్‌పేటలో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకుంటున్నట్టు చెప్పారు. బోట్లకు డీజిల్‌ను రాయితీపై సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆర్‌అండ్ బి రోడ్డు నుంచి సముద్రతీరం వరకు రూ.51 లక్షలతో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరిని పరామర్శించారు. పలువురు గ్రామస్తులకు సంక్షేమ పథకాలతో ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పాయకరావుపేట పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్ దేవవరపు రాజేష్ ఖాన్నా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, మత్స్యకార నాయకులు మైలపల్లి అశోక్, సీనియర్ నాయకులు దేవవరపు సూర్యచక్రం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సన్యాసినాయుడు

మునగపాక: గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం మునగపాకలో బీజేపీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు యల్లపు రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నేతలు దొడ్డి సత్యనారాయణ,మళ్ల కాలేశ్వరరావు,బొడ్డేడ భాస్కరరావు, యల్లపు శ్రీరాములు, మళ్ల రామజోగినాయుడు.ఇందలి సన్యాసిరావు,మళ్ల మల్లయ్యనాయుడు , భార్గవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు మొక్కల పంపిణీ



కోటవురట్లలో మొక్క అందజేస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు



మునగపాక దళితవాడలో టేకు మొక్కలు అందజేస్తున్న సర్పంచ్ అప్పారావు

కోటవురట్ల: గ్రీన్ మిలీనియంతో పర్యావరణాన్ని కాపాడుకుందామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఆర్‌ఎస్ సీతారామరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రీన్ మిలీనియం కార్యక్రమం ద్వారా డ్వాక్రా సంఘాలకు శుక్రవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం పొందడంతో పాటు కాలుష్యం తగ్గించవచ్చన్నారు. ఏపీఎం రమణకుమారి మాట్లాడుతూ మండలంలోని 1,470 గ్రూపులకు 4,241 మొక్కలు అందజేసినట్టు తెలిపారు.పలు రకాల పండ్ల మొక్కలను రాయితీపై అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు శింగంపల్లి కిషోర్, ఉప్పు శేఖర్, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మునగపాక: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. స్థానిక దళితవాడలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంటింటికీ ఆయన శుక్రవారం టేకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు,ఏపీవో ఎరకయ్య,ఈసీ సంధ్య,టీఏ రమణ,ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవింద తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



కుమారపురం ప్రాంతంలో చేతికి అందినంత ఎత్తులో ఉన్న వైర్లు

మునగపాక: మండలంలోని పల్లపు ఆనందపురం శివారు కుమారపురంలో పలుచోట్ల విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి.రైతుల కమతాల నుంచి పొలాల మీదుగా విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉన్నాయి. ఇవి చేతికి అందినంత ఎత్తులో ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతు పల్లెల ప్రకాశరావు తెలిపారు.గాలులు వీచే సమయంలో వైర్లు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజా సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

అచ్యుతాపురం(అనకాపల్లి): నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో ఈ నెల 23న నిర్వహించనున్న ప్రజా సింహ గర్జనకు సంబంధించిన పోస్టర్‌ను అచ్యుతాపురంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నేత పుర్రె రవి చంద్ర యాదవ్ మాట్లాడుతూ రైతులు,బడుగు,బలహీన వర్గాల కోసం బోడె రామచంద్రన్న నేతృత్వంలో నిర్వహించే ఈ సింహ గర్జనకు యలమంచిలి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో హాజరు కావాలని ఆయన కోరారు. చైతు యాదవ్,కిలాడి బాబ్జి,సింగంపల్లి సాయి యాదవ్,పక్కుర్తి నవీన్,చొప్ప గోవిందరాజు,పుర్రె నానియాదవ్,ఈగల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన



బీజామృతం తయారు చేస్తున్న దృశ్యం

రాంబిల్లి: వెల్చూరులో సేంద్రియ ఎరువుల వినియోగం, తయారీపై ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. డీపీఎం లచ్చన్న ఆదేశాల మేరకు వై.లక్ష్మి, ధనలక్ష్మి , శ్రావణి స్వయం సహాయక సంఘాల మహిళలకు బీజామృతం తయారీపై అవగాహన కల్పించారు.

పొరపాట్లు లేకుండా ఓటర్ల జాబితా సవరణ

తుమ్మపాల: ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావీయకుండా ఓటర్ల జాబితా సవరణ పక్కాగా చేపట్టాలని బీఎల్‌వోలకు ఆర్డీవో ఏజే చిన్నికృష్ణ సూచించారు. పట్టణంలోని గుండాల వద్దనున్న సచివాలయంలో అనకాపల్లి, కశింకోట మండలాల బీఎల్‌వోలకు శుక్రవారం ఓటరు సవరణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో లోపాలుకు ఆస్కారం లేకుండా ఫొటో గుర్తింపుతో కూడిన స్పష్టమైన జాబితాను తయారుచేయాలన్నారు. జాబితాలో సవరణలు, వయసు నిర్ధారణను సెప్టెంబర్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ 16 నాటికి ముసాయిదా ఎన్నికల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ఓటరు జాబితా సవరణలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. జనాభా, స్త్రీ, పురుష నిష్పత్తులను బేరీజు వేసుకుంటూ ఓటరు జాబితా పక్కాగా ఉండేలా జాగ్రత్తలు వహించాలన్నారు.

రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనులు

కశింకోట: స్థానిక పూసర్ల వీధి రామాలయం నుంచి కోళ్ల సంత వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం చేపట్టారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రూ.12 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో పనులు మొదలెట్టారు.